## సంక్షేమ సేవలు

- సంఘము మొదట్లో సంఘ పరిధిలోని అన్ని గ్రామాలను విద్యుదీకరణ చేయుటకు మరియు రైతులబావులకు కనెక్షన్లు యివ్వడానికి గాను విద్యుత్ శాఖ నుండి రూరల్ డిటెంచర్లు కొనుగోలు చేసి పక్క గ్రామాలకంటే ముందుగా సంఘ గ్రామాల్లో విద్యుదీకరణ చేసట్టడానికి జరిగినది.
- సంఘ గ్రామాలలో సాగు ఎద్దడి ఉన్నప్పుడు ప్రజలకు త్రాగు నీరు అందింగుటకు గాను సంఘము స్వంత ఖర్చులతో బోరు బావులు వేయించినది.
- కుటుంబ నియంత్రణకు గాను అర్హులైన దంపతులకు అవగాహన సదస్సులు ఏర్పాటుచేయడమైనది.
- సంఘము ఈ దిగువ తెలిపిన సంక్షేమ కార్యక్రమములను తన స్వంత నిధులనుండి చేపట్టుచున్నది.
- సంఘములో సభ్యులు లేదా సభ్యుని భార్య / భర్త చనిపోయినగో దహన సంస్కరణలఖర్చులకు గాను రూ. 3,000/-లు నగదు మరియు 50 కిలోలసన్న బియ్యము ఇవ్వబడును.
  - సంక్షేమ డిపాజిటు పథకము ద్వారా సభ్యులనుండి రూ. 1,250/-లు తగ్గకుండా మరియు రూ, 2,000/- లకు మించకుండా డాపాజిటు స్వీకరించి అట్టి దానిపై మరణానంతరము 12.5 రెట్లు అధికముగా అనగా (రూ. 25,000లనుండి రూ. 50,000లవరకు) సభ్యుని నామిని లేక వారసులకు సంఘ నిధులనుండి చెల్లించబడుచున్నది.
  - సంఘ సభ్యులకు ఆరోగ్య శిబిరములు మరియు సంఘ సభ్యులయొక్క పశువులచికిత్సా శిబిరములు తరచుగా నిర్వహించుచున్నాము.
  - సభ్యులపిల్లలు ఎవరైతే ఉన్నత చదువులు అనగా బి.టెక్., బి. ఎస్. సి. అగ్రికల్చర్, వెటర్నరి, బి. ఫార్మసి. కోర్సులు చదువుతున్న వారికి రూ. 5,000/-లపారితోషికము మరియు ఎం.బి.బి.యస్. కోర్సు చదువుతున్న వారికి రూ. 7,500/-లపారితోషికము ప్రతి సంవత్సరము యివ్వబడుచున్నది.

## జీవిత భీమా సేవలు

- సంఘ సభ్యులకు జనతా సామూహిక ప్రమాద భీమా పథకము అమలు చేస్తు ప్రమాద వశాత్తు మరణించిన సభ్యుని వారసునికి రూ. 50 వేలు లభింపజేస్తున్నది. ఇట్టి ప్రీమియము సంఘమే భరించుచున్నది.
- జనశ్రీ భీమా యోజన పథకం క్రింద సంఘముచే ప్రీమియం చెల్లించబడి సభ్యుడు మరణిస్తే రూ. 70,000/-లవరకు క్లేములు పొంది దాని నుండి పంట ఋణము వసూలు చేసుకొని మిగిలిన సొమ్మును సభ్యుని వారసునికి చెల్లించబడుతుంది. దానితో పాటు సభ్యుని ఇద్దరు పిల్లలకు 9వ తరగతి నుండి ఇంటర్ చదివే వారికి సం॥ 1 టికి రూ. 1200/- వరకు స్కాలర్ షిప్పు చెల్లించబడుచున్నది.
- ఇఫ్కో ఎరువులు కొన్న సభ్యులు సంవత్సరములోపు ప్రమాదవశాత్తు మరణించినట్లయితే బస్తా ఒక్కంటికి రూ. 4,000/-లచొప్పున 25 బస్తాలవకరు, అనగా అక్ష రూపాలయ వరకు భీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నది.
- సంఘము భీమా సంస్థలకి ఏజెంట్‌గా వ్యవహరిస్తూ అనేక భీమా పథకములసౌకర్యాన్ని సభ్యులకు అందచేస్తున్నది.

## వినిమయ సేవలు

- బియ్యం, నూకలు మరియు తౌడు సూపర్ జబారులో విక్రయించబడుచున్నవి.
- పంట గ్యాసు, గ్యాస్ స్టౌలు, విడిభాగములు మరియు పంట నూనెలు విక్రయించబడుచున్నవి.
- సూపర్ బజారులో వస్త్రములు విక్రయించబడుచున్నవి.

## సంఘము విజయవంతముగా నడుస్తున్నందుకు గలకారణములు

- సంఘములో అవతలి వారి ముఖ్యంగా రాజకీయ జోక్యము లేక పోవుట
- అంకిత భావము మరియు నిజాయితి గలమేనేజ్‌మెంట్
- సకాలములో అప్పులబట్వాడ
- చురుకైన సభ్యులు
- సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించబడుట
- ఋణవితరణను మార్కెటింగ్‌తో అనుసంధానము చేయుట
- సంఘము యొక్క స్వంత నిధులను క్రమేణ పెంచుట
- ఉద్యోగులసేవా ధృక్పదము
- సభ్యులకు ఉన్నత ప్రమాణాలు కలఅలవాట్లను కలుగచేయుట
- సమర్ధ వంతమైన మార్కెటింగ్ మేనేజ్‌మెంట్

## అలిగిరెడ్డి కాశీ విశ్వనాథ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి

- ఈ సంఘము ఆధ్వర్యములో గ్రామాలమరింత అభివృద్దికి గాను వ్యవస్థాప అధ్యక్షులపేరు మీద 2000 సంవత్సరములో ఒక గ్రామీణాభివృద్ధి సంస్థను స్థాపించి ఈ క్రింది కార్యక్రమములను చేపట్టడము జరుగుచున్నది.
- జూనియర్ కాలేజి మరియు డిగ్రీ కాలేజీ నడిపించబడుచున్నవి.
- నాబార్డ్ వారి ఆర్ధిక సహాయముతో 3 వాటర్ షెడ్ ప్రోగ్రాంలు నిర్వహించబడుచున్నవి.

ISO 9001:2008
ధృవీకరించబడిన సంఘము


**ములుకనూరు సహకార గ్రామీణ బ్యాంకు మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్.,**

గ్రామము : ములుకనూరు, మండలము: భీమదేవరపల్లి,
జిల్లా: కరీంనగర్, తెలంగాణ - 505471
ఫోన్: 91 - 08727-248222, 248241,
ఫ్యాక్స్ నెం: 91-08727-248221
E-mail: mcrbms1956@gmail.com
Website: www.mcrbms.com



ISO 9001:2008
ధృవీకరించబడిన సంఘము


# సహకార సంస్థలు ఆదర్శ ప్రపంచాన్ని నిర్మించగలవు




**ములుకనూరు సహకార గ్రామీణ బ్యాంకు మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్.,**

## పరిచయము

సంఘము 1956 సంవత్సరములో స్థాపించబడినది.

373 సభ్యులతో ప్రారంభించబడినది.

వ్యవస్థాపక అధ్యక్షులు కీ!!శే!! అల్గిరెడ్డి కాశీవిశ్వనాథ రెడ్డి గారు.

వ్యవహారిక విస్తీర్ణము: కరీంనగర్ జిల్లాలోని 14 గ్రామములు.

ములుకనూరు, ముత్తారము, భీమదేవరపల్లి, గట్లనర్సింగాపూర్, కొత్తపల్లి, ఎర్రబెల్లి, గోపాల్‌పూర్, జీల్గుల, కొప్పూర్, రత్నగిరి, వంగర, కొత్తకొండ, మల్లారము, ముస్తఫాపూర్.

ప్రారంభములో వాటాధనము రూ. 2,300/-

## సంఘము యొక్క స్వరూపము

- హైద్రాబాద్ సహకార సంఘములచట్టము 1952 ప్రకారము 1956వ సంవత్సరములో రిజిష్టర్ కాబడినది.
- ఆంధ్రప్రదేశ్ సహకార సంఘములచట్టము 1964 అమలు అయిన తర్వాత సంఘము స్వతహాగా ఈ చట్టము పరిధిలోనికి పరిగణింపబడినది.
- ఈ సంఘము 1995 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘములచట్టము 1995 పరిధిలోనికి మార్చబడినది.
- మహాజన సభలో అర్హత కలిగిన సభ్యులతో సంవత్సరములో ఒక సారి సమావేశము నిర్వహించబడును.
- ఎన్నిక కాబడిన 15 మంది కార్యవర్గ సభ్యులతో కార్యవర్గ సమావేశము కనీసం నెలకు ఒకసారి నిర్వహించబడును.
- ఈ సంఘము 1969 వరకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకులతో అనుసంధానము కాబడినది. తదనంతరము స్టేట్ బ్యాంకు ఆఫ్ హైద్రాబాద్‌తో అనుసంధానము కావించబడినది.

## సంఘము స్థాపించకముందు నెలకొన్న పరిస్థితులు

- నీటిపారుదలసౌకర్యములలేమి. వర్షాధారిత వ్యవసాయము.
- అప్పులపై అధిక వడ్డీ రేటు.
- ఉత్పాదక వస్తువులు సబబు ధరలకు లభించకపోవుట.
- రైతులచే వ్యవసాయ ఉత్పత్తులఅమ్మకాలు లాభసాటిగా లేక పోవడము.
- రైతులలో ఆత్మ స్థైర్యము లేక పోవడము.

## ప్రాథమిక ఉద్దేశ్యములు

- సభ్యులకు సకాలములో తక్కువ వడ్డీ రేటుపై అప్పులు బట్వాడ చేయుట.
- ఎరువులు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు వగైరా వాటిని సరసమైన ధరలకు సరఫరా చేయుట.
- అధిక దిగుబడి యిచ్చు పంటలవిత్తనాలను సరఫరా చేయుట.
- సభ్యులనుండి వ్యవసాయ ఉత్పత్తులను ఖరీదు చేయుట.

## ఆర్థిక సేవలు

- **వాటాధనము:** సభ్యులప్రాధమిక వాటాధనము రూ. 100/- మరియు సభ్యుడు పొందే స్వల్పకాలిక మద్యకాలిక మరియు దీర్ఘకాలిక అప్పులపై వాటాధనము వసూలుచేయబడును.
- **త్రిఫ్టు డిపాజిట్లు:** సంఘము సభ్యులనుండి స్వయంకృత త్రిఫ్టు డిపాజిట్లు సంఘముతో జరుపబడిన లావాదేవీలను బట్టి సేకరించబడఋచున్నవి.
- **ఇతర డిపాజిట్లు:** సభ్యులనుండి కరంటు, సేవింగ్సు మరియు కాలపరిమితి డిపాజిట్లు సేకరించబడుచున్నవి.
- **పంట ఋణములు:** వివిధ పంటలపై ఎకరమునకు రూ. 16,000/-ల చొప్పున పంట ఋణములు 7 శాతము వడ్డీరేటుపై బట్వాడ చేయబడుచున్నవి.
- **మధ్యకాలిక అప్పులు:** వ్యవసాయ బావులు త్రవ్వకానికి, ఎలక్ట్రిక్ పంపు సెట్లు బిగించడానికి, పైపు లైన్లు వేయడానికి, స్ప్రింక్లర్లు, డ్రిప్పు ఇరిగేషన్ పరికరములకు, కోళ్ల పెంపకమునకు, గొర్రెలపెంపకమునకు, గేదెలు మరియు ఆవులపెంపకమునకు, పట్టు పరిశ్రమకు, కూరగాయలతోటల సాగుకు, పవర్‌టిల్లర్లకు, పవర్‌స్ప్రేయర్లకు, మక్కజొన్న షెల్లర్లకు, ట్రాక్టర్ల ట్రేలర్స్‌కు, మరుగుదొడ్లకు, సోలార్ లాంతర్లకు, వంట గ్యాస్ వగైరాలకు, మధ్యకాలిక అప్పులు 3 సంవత్సరములలో 6 పంటలసీజన్ వాయిదాలలో బట్వాడ చేయబడుచున్నవి.
- **దీర్ఘకాలిక అప్పులు:** ట్రాక్టర్లు, హార్వెస్టర్ల కొనుగోలునుకు, వరి నాటు యంత్రము మరియు పండ్ల తోటలకు 7 సంవత్సరములలో 14 పంట సీజన్ వాయిదాలపై దీర్ఘకాలిక అప్పులు బట్వాడ చేయబడుచున్నవి.
- **నార్మల్ పంటలఋణములు:** సభ్యుని వాటాధనము మరియు డిపాజిట్లు నిల్వలఆధారముగా అదనపు సాధారణ (నార్మల్) పంటలఅప్పులు బట్వాడ చేయబడుచున్నవి.

## ఉత్పాదక సేవలు

- సంఘ పరిధి గ్రామాల్లోని గోదాములలో విత్తనాలు, ఎరువులు మరియు క్రిమి సంహారక మందులు విక్రయించడము జరుగుచున్నది.
- రైతులకు కావలపినటువంటి ఎలక్ట్రిక్ పంపు సెట్లు, పైపులైన్లు మరియు వాటికి కావలసిన విడి భాగాలు సంఘము యొక్క సూపర్ బజార్‌లో విక్రయించడము జరుగుచున్నది.
- పెట్రోల్, డీజిల్ మరియు లూబ్రికెంట్ ఆయిల్స్ సంఘ పెట్రోల్ పంపులో విక్రయించడము జరుగుతున్నది.

## వ్యవసాయ విస్తరణ సేవలు

- మట్టి పరీక్షలప్రయోగశాలకలదు, మట్టి పరీక్ష చేసి రైతులకు తగిన సలహాలు ఇవ్వబడును.
- పంటలతెగుళ్ళ నివారణకు మరియు వ్యవసాయ యాజమాన్య సూచనలు సంఘ వ్యవసాయ అధికారులచే యివ్వబడును.
- రైతులకు అనుభవజ్ఞులైన వ్యవసాయ నిపుణులచే అవగాహన సదస్సులు నిర్వహించబడుచున్నవి.
- శ్రేష్టమైన వ్యవసాయ నిర్వహణ పరిజ్ఞానమునకై సభ్యులను క్షేత్రసందర్శనలకు తీసుకెళ్ళడము జరుగుతున్నది.

## విలువ పెంచే మరియు మార్కెటింగ్ సేవలు

- రైతు వ్యవసాయ ఉత్పత్తులను వారి గ్రామ గోదాములోనే ఖరీదు చేయబడుచున్నది.
- జపనీయులసాంకేతిక పరిజ్ఞానముతో గంటకు 4 టన్నులవరిధాన్యమును పట్టే సామర్ధ్యము గలరైస్ మిల్లు సంఘములో కలదు.
- గంటకు 2 టన్నులవరిధాన్యము పట్టే సామర్ధ్యము కలబిన్ని రైసు మిల్లు కలదు.
- గంటకు 10 టన్నులవరి విత్తనములు శుద్ధి చేసే యంత్రములు సంఘములో కలవు.
- సంఘములో 35 పత్తి జిన్నింగ్ మెషిన్లు మరియు ప్రెస్సింగ్ యూనిట్‌తో కూడిన పత్తి జిన్నింగ్ మిల్లు కలదు.
- ఋణవితరణను మార్కెటింగ్‌లో అనుసంధానము చేయబడి, రైతులనుండి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి వాటికి విలువను పెంపొందించి మార్కెట్ చేయడము జరుగుతున్నది. తద్వారా వచ్చినటువంటి లాభాలను బోనస్ రూపములో రైతులకు పంచడము జరుగుతున్నది.

## దృక్పథము

- రైతులు పని దొరకక పట్టణములకు వలస పోవడాన్ని నివారించుట
- రైతులయొక్క సామాజిక - ఆర్థిక స్థితి గతులను పెంపొందించడము
- వ్యవసాయ ఉత్పత్తి మరియు విపణి / మార్కెటింగ్‌పై రైతులు పూర్తి అజమాయిషిని పొందడము.

## సంస్థ విధి / ఆదర్శము

రైతు సభ్యులనియంత్రణలో స్వావలంభన కలిగియున్న నైతిక, స్వచ్ఛంద, ప్రజాస్వామిక, వ్యవసాయ సహకార సంఘం.








